


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి : 04 సంచిక : 535 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ 27- మార్చి, 2025 పేజీలు : 16 వెల రూ.6/

# ఉప ఎన్నికలు రావు



బీఆర్ఎస్ హయాంలో రానివి ఇప్పుడెలా వస్తాయి?.. అప్పుడున్న రాజ్యాంగమే ఇప్పుడుంది

బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై కఠిన చర్యలు.. వాటి నిరోధానికి సిట్

వాటిని నిర్వహించినా, ప్రచారం చేసినా ఉపేక్షించం.. కేటీఆర్, హరీశ్‌ల దుష్ప్రచారం

పెట్టుబడులను అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు.. వారి పోటీ తలనొప్పిగా మారింది

గచ్చిబౌలిలో ఓ వ్యక్తికి గతంలో ఇచ్చిన భూమిని సుప్రీంలో గెలిచి స్వాధీనం చేసుకున్నాం

శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు - విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేద్దాం

ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరం - ఉపాధ్యాయులతో కొట్లాడే శక్తి నాకు లేదు

వ్యవస్థ బలోపేతానికి సహకరించాలి: సీఎం

హైదరాబాద్, మార్చి 26 ( రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలెవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే వారమే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ నేతలు ఊదరగొడుతున్నారని, కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రావని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న రాజ్యాంగమే ఇప్పుడు కూడా ఉందని, స్పీకర్ వ్యవస్థ, చట్టం అవే ఉన్నాయని, ఏవీ మారలేదని గుర్తు చేశారు. అలాంటిది.. బీఆర్ఎస్ హయాంలో పార్టీలు మారిన నేతల విషయంలో రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని ప్రశ్నించారు. బుధవారం శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని

## తెలంగాణలో 210 లక్షల క్వింటాళ్ల పత్తి సేకరణ

కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి



న్యూఢిల్లీ, మార్చి 26 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 110 పత్తి సేకరణ కేంద్రాల ద్వారా 210.19 లక్షల క్వింటాళ్ల పత్తిని సేకరించిందని కేంద్రొగ్గుగనులశాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి తెలిపారు. దీని విలువ రూ. 15,556 కోట్లు

## స్పీకర్ మాట్లాడనివ్వడం లేదు

అవకాశమివ్వాలని కోరితే వాయిదావేసి పారిపోయారు: రాహుల్‌గాంధీ

విపక్ష నేత హుందాగా మెలగాలి సభానియమాలు పాటించాలి: సభాపతి





## గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

-రాష్ట్రాలు చట్టాలు చేసుకోవచ్చునని స్పష్టం చేసిన అశ్వినీ వైష్ణవ్

కేంద్రం నైతికతను ప్రశ్నించే హక్కు లేదన్న కేంద్ర మంత్రి రాష్ట్రాల పరిధిలోని అంశమే అయినా కేంద్రం చర్యలు తీసుకుంటోందని వెల్లడి కేంద్ర ప్రభుత్వం గేమింగ్, ఆన్‌లైన్ బెట్టింగ్‌పై కీలక ప్రకటన చేసింది.

హిందీ, ఇంగ్లీష్‌లో మాట్లాడలేను..

## నేను తెలుగు బిడ్డను: - మంత్రి సీతక్క



-తెలుగు రాష్ట్రంలో ఎక్కడో గూడెంలో పుట్టానన్న సీతక్క

-తనకు హిందీ, ఇంగ్లీష్ రాదని చెప్పడం సరికాదన్న సీతక్క

## భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్తుల భవనం

శిథిలాల కింద ఇద్దరు మేస్త్రీలు.. పలువురు కూలీలూ ఉండే అవకాశం?

కొనసాగుతున్న సహాయక చర్యలు.. కాపాడాలంటూ ఓ మేస్త్రీ ఆర్తనాదాలు

స్లాబ్‌కు రంధ్రం చేసి ఆక్సిజన్, నీరు.. పర్యవేక్షిస్తున్న కలెక్టర్, అధికారులు

పాత భవనంపై సామర్థ్యానికి మించి ఐదంతస్తుల నిర్మాణం వల్లే ప్రమాదం

పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయిన భవన యజమాని!





## యూపీఐ సేవల్లో అంతరాయం

దేశవ్యాప్తంగా కొన్ని గంటలపాటు నిలిచిన లావాదేవీలు

పేమెంట్ యాప్స్ పనిచేయక తీవ్రంగా ఇబ్బందిపడ్డ ప్రజలు

డబ్బు కోసం ఏటీఎంల వద్దకు పరుగులు.. వ్యాపారాలపై దెబ్బ

హైదరాబాద్ సిటీ, మార్చి 26 : దేశవ్యాప్తంగా బుధవారం సాయంత్రం ఐదు గంటల నుంచి దాదాపు రాత్రి 8.30 గంటల దాకా యూపీఐ సేవల్లో అంతరాయం ఏర్పడింది. సర్వర్ డౌన్ కావడంతో చెల్లింపులు జరగక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిరాక్స్ దుకాణాల్లో రూ.2 చెల్లించడానికి సైతం ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం వంటి పేమెంట్ యాప్స్‌పై ఆధారపడుతూ, వాటికి



## టూరిజం గురించి 30 ఏళ్ల క్రితమే చెప్పాను

కూనంనేని వ్యాఖ్యలపై సీఎం స్పందన

అమరావతి, మార్చి 26 తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలను కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. 'గతంలో నేను కమ్యూనిజం లేదు క్యాపిటలిజం లేదు.. ఉన్నదల్లా టూరిజమేనని అన్నాను. కమ్యూనిజం లేదంటారా.. అని అప్పుడు నన్ను కమ్యూనిస్టులు తిట్టారు. నా ఉద్దేశం ఏమిటంటే టూరిజం వల్ల అభివృద్ధి జరుగుతుందని. నిన్న తెలంగాణ అసెంబ్లీలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. ఖర్చులేని ఇజం టూరిజమని చెప్పారు. నా మాటలు అర్థం చేసుకోవడానికి వారికి 30 ఏళ్లు పట్టింది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఉప ఎన్నికలు రావు



హైదరాబాద్, మార్చి 26 ాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలెవరూ ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వచ్చే వారమే రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్‌ఎస్ నేతలు ఊదరగొడుతున్నారని, కానీ.. ఎట్టి పరిస్థితుల్లోనూ రావని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో ఉన్న రాజ్యాంగమే ఇప్పుడు కూడా ఉందని, స్పీకర్ వ్యవస్థ, చట్టం అవే ఉన్నాయని, ఏవీ మారలేదని గుర్తు చేశారు. అలాంటిది.. బీఆర్‌ఎస్ హయాంలో పార్టీలు మారిన నేతల విషయంలో రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయని ప్రశ్నించారు. బుధవారం శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక బెట్టింగ్ యాప్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లపై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని సీఎం తెలిపారు. వీటి నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ రమ్మీలకు ప్రచారం చేసినా, నిర్వహించినా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ హయాంలో ఆన్‌లైన్ గేమ్స్ నిషేధానికి చట్టం చేసినప్పటికీ.. అమల్లో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని ఆరోపించారు. గుట్కా వంటి నిషేధిత పదార్థాల సరఫరా పెరిగిందన్నారు. గత చట్టంలో ఇటువంటి కేసులకు రెండేళ్ల వరకే జైలుశిక్ష ఉందని, దానిని సవరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ రమ్మీ, గేమ్స్‌కు ప్రచారం కల్పించిన వారిని విచారించామని తెలిపారు. అయితే కేవలం ప్రచారం కల్పించిన వారిని విచారించడం వల్ల సమస్య పరిష్కారం కాదని, అందుకే సిట్‌ను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఆన్‌లైన్ బెట్టింగ్, నేరాల్లో ఏ రకమైన భాగస్వామ్యం ఉన్నా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ అంతర్జాతీయ నేరంగా మారిందని సీఎం రేవంత్ అన్నారు. నేరం జరిగిన తర్వాత సర్కారు స్పందించే తీరే చాలా ముఖ్యమన్నారు. ఎంఎంటీఎస్ రైలు అత్యాచార ఘటన తెలియగానే అప్రమత్తమయ్యామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని కొందరు విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఓఆర్ఆర్ వద్ద వెటర్నరీ డాక్టర్ ఘటన, నడిరోడ్డుపై న్యాయవాద దంపతుల హత్య, సింగరేణి కాలనీలో చిన్నారిపై హత్యాచారం, జూబ్లీహిల్స్ పబ్‌లో ఓ యువతిపై రేప్ లాంటి ఘటనలు జరిగాయని సీఎం గుర్తు చేశారు. 2020లో అత్యాచారాల్లో దేశంలోనే తెలంగాణ నాలుగో స్థానంలో ఉందన్నారు. జూబ్లీహిల్స్ పబ్ రేప్ ఘటనలో ఓ బీఆర్‌ఎస్ నేత కొడుకు ఉన్నాడని, అలాగే ఓ మంత్రి కుమారుడి ప్రమేయం కూడా ఉన్నట్లు ప్రచారం జరిగిందని అన్నారు. తమ ప్రభుత్వం నేరగాళ్లపై కఠినంగా, బా?ధితులపై సానుభూతితో ఉంటుందని సీఎం చెప్పారు. రాష్ట్రంలో వ్యసనాలకు తావు లేదని, జూదం, గంజాయి, కోడి పందేలు ఇక్కడ ఇప్పుడు నడవవని స్పష్టం చేశారు. ఇక ఎమ్మెల్యేలు పార్టీ మార్పునకు సంబంధించి గతంలోని విధానాలే ఇప్పుడూ ఉన్నాయని, అదే సంప్రదాయాన్ని తామూ అనుసరిస్తామని చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం విపక్ష నేతలను చేర్చుకుని మంత్రి పదవులు కూడా ఇచ్చిందని, తాము అలా చేయలేదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ సభ్యుడు హరీశ్‌రావు కల్పించుకుని, 'కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తారా..' అని అన్నారు. దీంతో.. కేసీఆర్ అడుగు జాడల్లో నడిస్తే తాము మడుగులో పడతామని సీఎం వ్యాఖ్యానించారు. ఉప ఎన్నికలు వస్తున్నట్లు, తానే అభ్యర్థినంటూ ఒకాయన ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గతంలో మంచి దుస్తులు వేసుకుంటే ఆయన ఉద్యోగం ఊడుతుందని చెప్పానని, తాను చెప్పినట్లుగానే ఆయన మంత్రి పదవి పోయిందని అన్నారు. తమ దృష్టి ఉప ఎన్నికలపై లేదని, ఉపాధి, ఉద్యోగాలు, శాంతిభద్రతలు, అభివృద్ధిపైనే ఉందని చెప్పారు. బీఆర్‌ఎసపై తమకు ద్వేషం లేదని, కానీ.. క్షణికావేశంలో యాసిడ్ దాడులకు తెగబడినట్లుగా మాట్లాడితే నియంత్రిస్తామని అన్నారు.

%పెట్టుబడులను అడ్డుకునే ప్రయత్నం..

రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ప్రచారం చేస్తూ.. పెట్టుబడులు రాకుండా అడ్డుకుంటున్నారని సీఎం రేవంత్ ఆరోపించారు. రాష్ట్రం దివాళా తీస్తే బీఆర్‌ఎసకు సంతోషమా? అని ప్రశ్నించారు. శాంతిభద్రతల విషయంలో కఠినంగా ఉండడం వల్లే పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రతిష్ఠ మసకబారేలా బీఆర్‌ఎస్ వ్యవహరిస్తోందని, అభివృద్ధిపై ఆ పార్టీ యాసిడ్ దాడి చేస్తోందని వ్యాఖ్యానించారు. బీఆర్‌ఎస్ నేతలకు రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని, అధికార కాంక్షతో ఎలాంటి అసత్య ప్రచారాలకైనా తెగబడతారని ఆరోపించారు. అధికారం లేకపోతే బతకలేమన్న ధోరణిలో ఆ పార్టీ ఉందన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. గతంలో ప్రతిపక్ష నేతగా జానారెడ్డి రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా అధికార పక్షానికి సలహాలు, సూచనలు ఇచ్చారని, ఆయన బాటలో బీఆర్‌ఎస్ నడవాలని సూచించారు. సాధారణ ఎన్నికలకు మరో నాలుగేళ్ల సమయం ఉన్నా.. ఇప్పుడే ఎన్నికలు వచ్చినట్లు, తాము అధికారంలోకి రాబోతున్నామన్నట్లు బీఆర్‌ఎస్ కలలు కంటోందని సీఎం రేవంత్ విమర్శించారు. బీఆర్‌ఎసలో ఒకాయన ఉదయం ప్రెస్‌మీట్ పెడితే, మరొకరు సాయంత్రం ట్విటర్‌లో పోస్టు చేస్తాడని, వారిద్దరి (కేటీఆర్, హరీశ్‌రావు) మధ్య పోటీ తమకు తలనొప్పిగా మారిందని రేవంత్ వ్యాఖ్యానించారు. సీఎంగా తాను అందరు ఎమ్మెల్యేలకూ అందుబాటులో ఉంటానని, గజ్వేల్ ఎమ్మెల్యే వచ్చినా ఆయన సమస్యను పరిష్కరిస్తానంటూ కేసీఆర్‌నుద్దేశించి వ్యాఖ్యానించారు. ఉత్తుత్తి, ఊదరగొట్టే బడ్జెట్ పెడితే రూ.4 లక్షల కోట్లు దాటేదని, కానీ.. తాము బీఆర్‌ఎస్ సర్కారులా కాకుండా వాస్తవికత ఆధారంగా బడ్జెట్ పెట్టామని అన్నారు.

గచ్చిబౌలి భూమి.. బిల్లీరావు నుంచి స్వాధీనం

గచ్చిబౌలిలోని భూములను ఉమ్మడి రాష్ట్రంలో బిల్లీరావు అనే వ్యక్తికి ఇచ్చారని, ఆ భూమిపై కేసు ఉంటే సుప్రీం కోర్టులో వాదించి తమ అధీనంలోకి తీసుకున్నామని సీఎం రేవంత్ తెలిపారు. దానిని అభివృద్ధి చేస్తామంటే బీఆర్‌ఎస్ అడ్డుకుంటోందని ఆరోపించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నవారు ఆ భూమిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. రూ.వేల కోట్ల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకుందని, అర్ధరాత్రి అప్పనంగా ఎవరికీ కట్టబెట్టలేదని అన్నారు. అక్కడి భూములను అభివృద్ధి చేయాలనుకుంటే.. యూనివర్సిటీ పిల్లల్ని రెచ్చగొడుతున్నారని, కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఆ భూమిలో గుంటనక్కలున్నాయని, వాటికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గచ్చిబౌలిలోని భూములకు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఏం సంబంధమని సీఎం ప్రశ్నించారు. ఎక్కడ భూసేకరణ చేయాలన్నా బీఆర్‌ఎస్ అడ్డుకుంటోందని మండిపడ్డారు. సీఎం అత్తగారి ఊరైన ఆమన్‌గల్‌కు రోడ్లు వేస్తున్నారంటూ హరీశ్‌రావు ఆరోపించారని, కానీ.. వారు 50 ఏళ్ల క్రితమే అక్కడి నుంచి వెళ్లిపోయారని తెలిపారు. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్‌కు మధ్య 11 చోట్ల రేడియల్ రోడ్లు వేస్తున్నామని, అందులో భాగంగానే ఆమన్‌గల్ వరకు రేడియల్ రోడ్డు వస్తుందని అన్నారు. రోడ్లు, పరిశ్రమలు, ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళన వద్దా? అని నిలదీశారు. గత ప్రభుత్వాల హయాంలో చేసిన అభివృద్ధిని కొనసాగించే చరిత్ర కాంగ్రెసకు ఉందన్నారు.

# భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్తుల భవనం

భద్రాచలం మార్చి 26 : భద్రాచలంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ ఆరు అంతస్తుల భవనం నిట్టనిలువునా కూలిపోయింది.. ఇద్దరు తాపీ మేస్త్రీలు శిథిలాల కింద చిక్కుకున్నారు. అయితే పలువురు కూలీలు కూడా ఉండే అవకాశముందని అనుమానిస్తున్నారు. బాధితులను కాపాడేందుకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. బుధవారం మధ్యాహ్నం భద్రాద్రి రామయ్య ఆలయానికి కూతవేటు దూరంలో (సూపర్ బజార్ సెంటర్‌లో) ఈ ఘటన చోటుచేసుకుంది. శ్రీపతి నేషనల్ సేవా ట్రస్టుకు చెందిన శ్రీ విజయ కనకదుర్గ భవానీ దేవస్థానం భద్రాద్రి భవానీ పేరుతో అక్కడ భవన (గుడి) నిర్మాణం చేపట్టింది. సుమారు 35 ఏళ్ల క్రితం నిర్మించిన పాత ఇంటిపైనే సామర్థ్యానికి (జీం1కు అనుమతి) మించి జీం5 నిర్మాణం చేపట్టడమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. ఒక్కసారిగా భవనం పేక మేడలా కూలి పెద్ద శబ్దాలు రావడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో స్థానిక జగదీశ్‌కాలనీకి చెందిన మేస్త్రీ పడిచాల ఉపేందర్‌రావు, లంబాడీ కాలనీకి చెందిన మేస్త్రీ కామేశ్ ఉన్నట్లు వారి కుటుంబీకుల ద్వారా తెలిసింది. ప్రమాద విషయం తెలిసి ఇద్దరి కుటుంబీకులు అక్కడికి చేరుకొని బోరున విలపించారు. అయితే మేస్త్రీలకు సాయంగా కూలీలు కూడా అక్కడ ఉండే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదం ఘటనపై స్థానికుల సమాచారంతో రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, విద్యుత్తు శాఖ అధికారులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్, ఆర్డీవో దామోదర్‌రావు, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ తదితరులు హుటాహుటిన చేరుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు సింగరేణి రెస్క్యూ బృందాన్ని రప్పించారు. సింగరేణి కార్మికులు సారపాక ఐటీసీ నుంచి తెప్పించిన యంత్రాలతో శిథిలాలు తొలగిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో చిక్కుకుపోయిన మేస్త్రీ కామేశ్ తనను కాపాడాలంటూ అరుస్తున్నట్లు సహాయక సిబ్బంది గుర్తించారు. అతడున్న గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్‌కు రంధ్రం చేసి ఆక్సిజన్, నీరు అందిస్తున్నారు. కలెక్టర్ జితేశ్‌తో పాటు అధికారులు అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. శిథిలాల కింద ఎంతమంది చిక్కుకుపోయారన్న దానిపై అధికారులు స్పష్టతనివ్వలేదు. ఇటు భవన యజమాని శ్రీపతి దంపతులు పోలీసుల ముందు లొంగిపోయినట్లు సమాచారం.



# తెలంగాణలో 210 లక్షల క్వింటాళ్ల పత్తి సేకరణ

### కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి



.న్యూఢిల్లీ, మార్చి 26 ( తెలంగాణలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో 110 పత్తి సేకరణ కేంద్రాల ద్వారా 210.19 లక్షల క్వింటాళ్ల పత్తిని సేకరించిందని కేంద్ర బొగ్గుగనులశాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి తెలిపారు. దీని విలువ రూ. 15,556 కోట్లు ఉంటుందని బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్‌లో పత్తికి సరైన ధరలు లభించకపోవడంతో 2024-25లో కనీస మద్దతుధరకే పత్తిని కొనుగోలు చేయడంతో తొమ్మిది లక్షల మందికి పైగా రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. దేశీయంగా పత్తి దిగుబడిలో మూడో స్థానంలో ఉన్న తెలంగాణలో 2014-15 నుంచి 2024-25 వరకూ సీసీఐ ద్వారా రూ.58 వేల కోట్లపై చిలుకు విలువ గల పత్తి సేకరించినట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. 2014-15లో క్వింటాల్ పత్తికి కనీస మద్దతు ధర రూ.3,750 కాగా, 2024-25లో దాదాపు రెండు రెట్లు పెరిగి రూ.7,121కి చేరిందన్నారు

# స్పీకర్ మాట్లాడనివ్వడం లేదు

**అవకాశమివ్వాలని కోరితే వాయిదావేసి పారిపోయారు: రాహుల్‌గాంధీ**

**విపక్ష నేత హుందాగా మెలగాలి**

**సభానియమాలు పాటించాలి: సభాపతి**



న్యూఢిల్లీ, మార్చి 26 లోక్‌సభను అప్రజాస్వామికంగా నడుపుతున్నారని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. స్పీకర్ ఓం బిర్లా సభలో తనను మాట్లాడనివ్వడం లేదన్నారు. ఏడెనిమిది రోజులుగా ఇదే జరుగుతోందని తెలిపారు. బుధవారం సభాపతి సభను వాయిదావేసే ముందు.. సభ్యులు సభలో హుందాతనం పాటించాలని చెప్పారు. సభలో కొందరి ప్రవర్తన ఉన్నత ప్రమాణాలకు అనుగుణంగా లేదంటూ పలు దృష్టాంతాలు తన దృష్టికి వచ్చాయన్నారు. తండ్రి-కుమార్తె, తల్లి-కుమార్తె, భర్త-భార్య సభ్యులుగా ఉండడం ఈ సభ చూసిందని.. ఈ నేపథ్యంలో సభలో సభ్యులు 349 నిబంధనకు అనుగుణంగా నడచుకోవాలని, ముఖ్యంగా ప్రతిపక్ష నేత నియమాల ప్రకారం ప్రవర్తించాలని తాను ఆశిస్తున్నట్లు తెలిపారు. సభాపతి ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి తక్షణ కారణమేంటో తెలియరాలేదు. అనంతరం పార్లమెంటు ప్రాంగణంలో రాహుల్ మీడియాతో మాట్లాడారు. 'సభలో నన్ను మాట్లాడనివ్వాలని విజ్ఞప్తిచేశాను. కానీ ఆయన పారిపోయారు. సభ నడిపే పద్ధతి ఇది కాదు. నా గురించి నిరాధారంగా మాట్లాడారు. నా ప్రస్తావన తెచ్చినందున నాకు మాట్లాడే అవకాశమివ్వాలని అడిగాను. అవసరం లేకపోయినా ఆయన సభను వాయిదావేసి వెళ్లిపోయారు. సభలో ప్రసంగించేందుకు ప్రతిపక్ష నేతకు చాన్సివ్వడం సంప్రదాయం. నేను ఎప్పుడు లేచినా మాట్లాడేందుకు అనుమతించడం లేదు. ఏడెనిమిది రోజులుగా ఇది జరుగుతోంది. ఇదో కొత్త ఎత్తుగడ. ప్రతిపక్షానికి ఇక్కడ తావులేదు' అని ఆరోపించారు.

# యూపీఐ సేవల్లో అంతరాయం

హైదరాబాద్ సిటీ, మార్చి 26 : దేశవ్యాప్తంగా బుధవారం సాయంత్రం ఐదు గంటల నుంచి దాదాపు రాత్రి 8.30 గంటల దాకా యూపీఐ సేవల్లో అంతరాయం ఏర్పడింది. సర్వర్ డౌన్ కావడంతో చెల్లింపులు జరగక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిరాక్స్ దుకాణాల్లో రూ.2 చెల్లించడానికి సైతం ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం వంటి పేమెంట్ యాప్స్‌పై ఆధారపడుతూ, వాటికి అలవాటుపడిపోయిన ప్రజలు.. కొంతసేపు అవి పనిచేయకపోవడంతో డబ్బుల కోసం ఏటీఎంల వద్దకు పరుగులు తీశారు. కొవిడ్ సమయంలో పెరగడం మొదలైన యూపీఐ చెల్లింపులు ఆ తర్వాత కాలంలో బాగా ఊపందుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మెజారిటీ ప్రాంతాల్లో ప్రజలు దాదాపు 90 శాతం చెల్లింపులు పేమెంట్ యాప్స్ ద్వారానే చేస్తున్నారు. అంతటి కీలకమైన యూపీఐ సేవలకు అంతరాయం.. అందునా వ్యాపారాలు జోరుగా సాగే సాయంత్రం సమయంలో కలగడంతో.. హొటళ్లు, కిరాణాషాపులు, షాపింగ్ మాల్స్, చిరువ్యాపారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ సమస్యపై సామాజిక మాధ్యమాల ద్వారా పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేశారు. దీంతో ఎక్స్‌లో 'యూపీఐడౌన్' అనే హ్యాష్ ట్యాగ్ వైరల్ అయ్యింది. ఔటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం రాత్రి 7.40 గంటల సమయంలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అయితే.. ఈ సమస్యను పరిష్కరించామని, సేవల్లో అంతరాయానికి చింతిస్తున్నామని ఎన్‌పీసీఐ బుధవారం రాత్రి 8.42 గంటల సమయంలో ఎక్స్ ద్వారా తెలిపింది.

## వికాస తరంగణి ఆధ్వర్యంలో పరకాల్లో పశువైద్య శిబిరం



అక్షర విజేత/పరకాల ప్రతినిధి

పరకాల పట్టణంలో పశువుల ఆసుపత్రి నందు వికాస తరంగణి హన్మకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో గోపూజ నిర్వహించి ప్రారంభించబడినది. ఈ కార్యక్రమంలో వికాస తరంగణి ఉపాధ్యక్షులు రిటైర్డ్ పశు సంవర్తన శాఖ జాయింట్ డైరెక్టర్ చాడ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ వికాస తరంగిణి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ అధికారుల సహకారంతో ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు అందిస్తామని వీటిని రైతులు చక్కగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ పశువుల శుభ్రంగా 60 పశువులకు వైద్యం అందించబడినది. అలాగే ఈ కార్యక్రమంలో డాక్టర్ కే. విజయ భాస్కర్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి హనుమకొండ జిల్లా, డాక్టర్ పి శ్రీనివాస్ సహాయ సంచాలకులు, సిహెచ్ వెంకటేష్ కమిషనర్, డాక్టర్ బి వినయ్, డాక్టర్ శ్రీరామ్ పశు వైద్యాధికారులు, పెద్ది ఆంజనేయులు ఎంపీడీవో, రవీందర్ నాథ్, కల్పన, రాంబాయి లాల్ సింగ్, రమేష్, కుమార్ పశు వైద్య సిబ్బంది,కుమారస్వామి, కిషోర్, కోటి, రవి పశు వుల మందుల షాపుల యజమాన్యం సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు దయాకర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, పాల్గొన్నారు.

## నీట్ 2025 వ్రాసే విద్యార్థులకు ఫిజిక్స్ లో ఉచిత శిక్షణు


అక్షర వీజేత ఖమ్మం:ఉ




దేశవ్యాప్తంగా నిర్వహించే నీట్ పరీక్షకు ప్రిపేర్ అయ్యే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫిజిక్స్ పేపర్ కు 15 రోజులపాటు జమ్మిబండ వెనుక వీధిలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు వి శ్రీనివాసరావు తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సుమారు 17 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతారని, ప్రతి సబ్జెక్టులో ప్రావీణ్యత సాధించగలిగితేనే మంచిర్యాంకును పొందగలమన్నారు.
కొందరు బైపీసీ విద్యార్థులు సైకలాజికల్ గా గణితం అంటే భయ పడుతుంటారు. అలాంటి విద్యార్థులకు సరైన ప్రణాలికా సాధనతో 20 రోజులలో 100 మార్కులకు పైగా సాధించవచ్చు అన్నారు. పాఠ్యాంశాలను ఈజీ, మీడియం, హార్డ్ గా విభజించుకొని కొద్దిపాటి సాధన తో మంచి మార్కులు సాధించవచ్చు అన్నారు. మే 4న జరిగే నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న ఖమ్మం విద్యార్థులు నీట్ ఫిజిక్స్ ఉచిత కోచింగ్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 7801023694, 9441481014 లను సంప్రదించాలన్నారు.

## సిద్ధారెడ్డి కళాశాల కోఆపరేటివ్ సొసైటీ మూసివేత





అక్షర విజేత ఖమ్మం :

శీలం సిద్ధారెడ్డి జ్యోతి కాలేజీ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఖమ్మం లిక్విడేటర్ గా బి రవికుమార్ సీనియర్ ఇన్స్పెక్టర్ సహకార శాఖ వీరిని నియమించినారు. తేదీ 26 మార్చి 25న లిక్విడేటర్ అధ్యక్షతన సంఘ సభ్యులు సమావేశమై సంఘ మూసివేతకు ఏకగ్రీవంగా తీర్మానించి తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా లిక్విడేటర్ ను కోరనైనది. బి.రవికుమార్ సీనియర్ ఇన్స్పెక్టర్/ లిక్విడేటర్.

## లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.

### -అందించిన టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబెర్ ఉమ్మినేని కృష్ణ.



అక్షర విజేత బోనకల్ :

మండల పరిధిలోని గోవిందపురం ఏ గ్రామానికి చెందిన భాగం శ్రీలక్ష్మి ప్రైవేట్, హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిదికీ దరఖాస్తు చేసుకోగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మంజూరు చేయడం జరిగింది. మంజూరైనా చెక్కు ను బుధవారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మనేని కృష్ణ లబ్ధిదారురాలు భాగం శ్రీలక్ష్మికి అందిచడం జరిగింది. లబ్ధిదారురాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డికి, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ మెంబర్ ఉమ్మినేని కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మినేని కృష్ణ మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక చొరవతో వేగంగా చెక్కులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు షేక్ ఇమామ్ భాయ్, ఓబీసీ కార్పొరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హారికా నాయుడు,బోనకల్ కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు వట్టుకొమ్మ శ్రీనివాస్ రెడ్డి, మందడపు నాగేశ్వరరావు చల్లా రామకృష్ణారెడ్డి,మొగిలిచర్ల సైదులు, ఎయిర్టెల్ నరసింహారావు ఖమ్మంపాటి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గొడ్డేటి మాధవరావు జన్మదిన వేడుకలు





అక్షర విజేత ఖమ్మం :

బిఆర్ఎస్ పార్టీ మరియు బీసీ సంఘం నాయకులు గొడ్డేటి మాధవరావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తదితరులు ఫోన్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం సాయంత్రం జూబ్లీపురా లో మాజీ ఎంపీ నామ క్యాంపు కార్యాలయంలో కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ ఆధ్వర్యంలో మాధవరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరావు తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మాధవరావు ను శాలువ తో సన్మానించారు. ఆయన ప్రజా సేవలో చేసిన కృషిని కొనియాడుతూ, మరింత ప్రజాసేవా స్పూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నిత్యం ప్రజా సేవలో ఉంటూ బీసీ వర్గాల అభివృద్ధికి పాటుపడాలని ఆయనకు సూచించారు. మాధవరావు పుట్టిన రోజు సందర్భంగా వాకాదని కోటేశ్వరరావు, వేజెండ్ల సురేష్ లతో పాటు నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, రేగళ్ల ప్రసాద్ లు మాధవరావుకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు తో పాటు యువజన నాయకులు ఎండి షారుఖ్ అర్షాద్, వేణు, ననాబాల హరీష్, గుంటి రాజు, మానస్, ఈశ్వర్, రమణ, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాధవరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజాసేవలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ప్రశాంతంగా జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు..





### -10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

అక్షర విజేత ఖమ్మం :

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.బుధవారం జిల్లా కలెక్టర్, రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా సెంటర్ ను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థినీ క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. ఈ సందర్భంగా జరుగుతున్న పరీక్ష వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిక్కా బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జరుగుతున్న మ్యాథ్స్ పరీక్షకు 250 మంది విద్యార్థులను కేటాయించగా, 100 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులను చెక్ చేసి లోపలికి అనుమతిస్తున్నట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో చీఫ్ సూపరింటెండెంట్ కె. శేఖర్ రావు, డిపార్ట్మెంట్ అధికారి ఎన్. శ్రీనివాస చారీ, సిట్టింగ్ స్క్వాడ్ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎంపిహెచ్ఏ (ఎం) సిహెచ్. శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# డిల్లీలో జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షులు భేటీ





### -క్షేత్ర స్థాయిలో పార్టీ పటిష్టపరచడం పై,నామినేటెడ్ పదవులపై చర్చ.

అక్షర విజేత ఖమ్మం :

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్ లు డిల్లీలో రైసాన రోడ్లో గల యువజన కాంగ్రెస్ కార్యాలయం లో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు జిల్లాలో పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులపై చర్చించి ఎప్పటి నుండో పార్టీలో కష్ట పడుతున్నవారికే ప్రాధాన్యత ఇచ్చే విధంగా కృషి చేయాలి అని మీనాక్షి నటరాజన్ ను కోరడం జరిగింది.అందుకు ఆమె సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు.

# శాసనమండలి ఆవరణలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన జ్వాలలు





### -హామీల అమలు కోసం వినూత్న తరహాలో ప్రభుత్వంపై ఒత్తిడి.

అక్షర విజేత ఖమ్మం :

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద తులం బంగారం ఇచ్చే హామీని అమలు చేయాలని వినూత్నంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన,తక్షణమే తులం బంగారం ఇవ్వాలని పెద్ద ఎత్తున నినాదాలు బంగారు కడ్డీలను పోలిన వాటిని ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు ఇప్పటివరకు పెళ్లయిన వారికి కూడా తులం బంగారం ఇవ్వాల్సిందేనని బీఆర్ఎస్ ఎమ్మెల్సీల డిమాండ్,తులం బంగారం కోసం ఎదురుచూస్తున్న ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ %డ% శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి, ఎమ్మెల్సీ %డ% ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తకెళ్లపల్లి రవీందర్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ వాణి దేవి .

# పెరటి తల్లి పెరటి షెడ్డును ప్రారంభించిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి





## -ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న డిఆర్డిఓ ఎల్.శ్రీలత.

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి (డిఆర్డిఓ) ఎల్.శ్రీలత ఉపాధి హామీ నిధులతో మంజూరై నిర్మించిన తల్లి కోళ్ల పెంపకం షెడ్ ను ఎలిమినేడు గ్రామంలో ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా డిఆర్డిఓ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామ మండలంనకు ఒకటి చొప్పున మహిళా సంఘాల ద్వారా లబ్ధి పొంది మదర్ బర్డ్స్ పౌల్ట్రీ ఫామ్ నిర్వహించుకుంటున్న మహిళా సభ్యులకు ఉపాధి హామీ నిధులతో రెండు లక్షల 99 వేల రూపాయలు విలువ కలిగిన కోళ్ల షెడ్డు ను మంజూరు చేసినట్టు అందులో భాగంగా బుధవారం ఎలిమినేడ్ గ్రామంలో మహిళా సంఘ సభ్యురాలు అయినటువంటి బుట్టి రాధిక కు మంజూరైన పౌల్ట్రీ షెడ్ ను ప్రారంభించినట్టు తెలిపారు. ఈ షెడ్డులోనే చిన్న కోళ్ల పిల్లను తయారుచేసి జిల్లాలోని నాటు కోళ్లు పెంపకం దారులు అందరికీ కోడి పిల్లలను అందజేయనున్నట్లు, జిల్లాలోని మహిళా సభ్యులందరికీ పెరటి కోళ్ల పెంపకంలో భాగంగా ప్రతి ఒక్కరికి కోడి పిల్లలు అందజేయనున్నట్టు తెలియజేసినారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో పౌల్ట్రీ షెడ్లు త్వరితగతిన పూర్తి చేసి ఈనెల ఆఖరి వరకు పేమెంట్ చేసుకుంటే వారికి వెంటనే నిధులు మంజూరు చేయడానికి అవకాశం ఉందని తెలియజేసినారు. అదేవిధంగా మహిళా సంఘాల ద్వారా పాడి పరిశ్రమ నిమిత్తం లోన్లు తీసుకున్న వారికి పశువుల షెడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా ఒక్కొక్కరికి 83 వేల రూపాయలు మంజూరు చేయనున్నట్టు ప్రతి మండలంలో పదిమంది లబ్ధిదారులకు అవకాశం ఉందని ఇప్పటికే నిర్మాణ పనులు చేపట్టిన వాళ్ళందరూ కూడా ఈ నెలాఖరు వరకు పూర్తి చేసుకోవాలని తెలియజేసినారు. అదేవిధంగా పండ్ల తోటలో పెంచుకునే రైతులకు పూర్తి సహకారం అందిస్తామని మామిడి, జామ, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, మునగ, వంటి తోటలు పెంచుకోవడానికి అవకాశం ఉందని ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులందరూ అర్హులని, గుంతలు తీయటం మొక్కలు కొనుగోలుకు, ఎరువులు పురుగు మందులకు, మరియు రెండున్నర సంవత్సరాలు మెయింటినెన్స్ కూడా రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేసినారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ఒక నర్సరీ నిర్వహిస్తున్నట్టు గ్రామంలోని వారికి కావలసిన మొక్కలు పెంచుతున్నట్లు, వన మహోత్సవంలో భాగంగా విరివిగా మొక్కలు నాటేందుకు నర్సరీలో మొక్కలు పెంపకం జరుగుతున్నట్టు అందులో భాగంగా ఈరోజు ఎలిమినేడు గ్రామంలో నర్సిని పరిశీలించడం జరిగినది. జిల్లాలో ఉపాధి హామీ పనులు అన్ని గ్రామ పంచాయతీలు జరుగుతున్నట్టు ముఖ్యంగా గ్రామములోని చెరువులు, కుంట కట్టలను బలోపేతం చేయడానికి నీటి నిల్వ సామర్థ్యం పెంచడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలియజేసినారు. ఎలిమినేడ్ గ్రామంలో చాకలోని కుంట కట్ట వద్ద పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రోజువారి వేతనం 300 రూపాయలు వచ్చే విధంగా కూలీలందరూ కూడా పనిచేసి మంజూరైన మొత్తం నిధులను వినియోగించుకోవాలని కూలీలకు తెలియజేసినారు ఈ కుంటకట్ట పనులలో రోజు 115 మంది కూలీలు పనిచేస్తున్నట్టు గత ఐదు వారాలుగా పనిచేస్తున్నారని తెలియజేసినారు. రైతులు తమ పొలంలలో ఫారం పాండ్స్ నిర్మించుకొని కరిగిపోతున్న భూగర్భ జలాలను పెంచుకునే విధంగా ప్రయత్నం చేయాలని తెలియజేసినారు ఈ ఫారం పాండ్స్ నిర్మాణంతో ఎండిపోయిన బోరు బావులు కూడా పునర్జీవం పొందుతాయని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం క్లస్టర్ ఏ పీ డి నరేందర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటమ్మ, ఏ పీ ఓ బి తిరుపతా చారి, ఈసీ రవికుమార్, ఏపీఎం రవీందర్, సీసీ నరసింహ పంచాయతీ కార్యదర్శి రవీందర్, సాంకేతిక సహాయకురాలు సునంద, ఫీల్డ్ అసిస్టెంట్ తొట్ల దాసు పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్ దేశ అభివృద్ధికి కీలక అడుగు

## జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు నున్నా రవికుమార్

అక్షర విజేత కుసుమంచి

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో పాలేరు బి.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు పుణ్యావతి అధ్యక్షతన జరిగిన మండల కార్యశాలకు ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హాజరైనారు ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం ప్రజల సంపదను దుర్వినియోగం కాకుండా చూడటం కోసం అధికారుల సమయ పాలన వృధా కాకుండా ఉండటం కోసం దేశం ఆర్థికంగా బలపడటం పరిపాలనపై దృష్టి పెట్టడం కోసం భావితరాల భవిష్యత్తు కు బంగారు బాటలు వేయడం కోసం దేశంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానాన్ని దేశంలో అమలు చేయడం కోసం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని వేయడం జరిగింది ఆ కమిటీ ఇచ్చిన సూచనల మేరకు దేశానికి దేశ భవిష్యత్తుకు వన్ నేషన్ వన్ ఎలక్షన్ చాలా అవసరం అని నిర్ధారించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం గ్రామాల్లో గ్రామ ప్రజల్లో విస్తృతంగా చర్చించాలని దానివల్ల జరిగే ప్రయోజనాలను ప్రజలందరికీ వివరించాలని భారతీయ జనతా పార్టీ నిర్ణయించింది నేషన్ ఫస్ట్ అనే నినాదంతోటి భారతీయ జనతా పార్టీ పాలన ఉంటుంది కావున దేశ ప్రయోజనాల దృష్ట్యా అమలు పరచాలని భారతీయ జనతా పార్టీ భావిస్తుందని దేశంలో ఎప్పుడు ఎక్కడ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని గతంలో అనేక సందర్భాల్లో జరిగిన ఎన్నికల్లో స్పష్టం అయింది కానీ కొన్ని ప్రతిపక్ష పార్టీలు దీన్ని అడ్డుకోవాలని కుట్రలు పన్నుతున్నారని వారికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని ఈ విషయాలను గ్రామాల్లో విస్తృతంగా చర్చించాలని సమాజాన్ని చైతన్య పరచాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు నూతనంగా నియమించిన జిల్లా అధ్యక్షుడు నెల్లూరు



కోటేశ్వరావు ను కుసుమంచి మండల కమిటీ తరపున ఘనంగా సన్మానించుకున్నారు ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో ముందుంటుందని దానికోసం పార్టీ నాయకత్వం అంతా కలిసికట్టుగా పోరాడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హాట్య నాయక్ నల్లగట్టు ప్రవీణ్ మందడపు సుబ్బారావు బానోతు రవి రాథోడ్ బజ్జూరు మల్లారెడ్డి బెల్లం మురళి ఉపేందర్ రెడ్డి నరేష్ మహేందర్ వెంకట్ రెడ్డి మట్ట రాములు వెంకటేశ్వర్లు అనేకమందిని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





## -20 మందికి రూ. 5.25 లక్షల మేరకు లబ్ది

అక్షర విజేత ఖమ్మం:ః-

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో వైరా, మధిర నియోజకవర్గాలకు చెందిన 20 మందికి చెక్కులను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, నాయకులు అందజేశారు. రూ. 5.25 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ గారు ప్రత్యేక చొరవతో వేగంగా చెక్కులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో..టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, ఓబీసీ కార్పొరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హారికా నాయుడు, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, కన్నెబోయిన సీతారామయ్య, ఖమ్మం పాటి రమేష్, కృష్ణారెడ్డి, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఉత్తేజ్ నాయక్, తాళ్లూరి రాము, తిరుమలి రెడ్డి, చింతమల్ల గురుమూర్తి, ఎయిర్టెల్ నరసింహారావు, జింగిపల్లి ప్రసాద్, మొగిలిచర్ల సైదులు, మందడపు నాగేశ్వరరావు, భాగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బడేటి శీను మనవడును పరామర్శించిన కందాళ..



అక్షర విజేత కూసుమంచి

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మ పిఎసిఎస్ సోసైటీ చైర్మన్ బడేటి శ్రీను మనుమడు అనారోగ్యంతో బాధపడుతుండడంతో హైదరాబాద్ బసవతారకం హాస్పిటల్ నందు చిన్నారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య విషయం తెలుసుకొని వారి సభ్యులను పరామర్శించారు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందళ ఉపేందర్ రెడ్డి .. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న,మాజీ ఎంపీటీసీ భర్త ఉడుగు వెంకటేశ్వర్లు, చేగమ్మ పిఏ సి స్ సొసైటీ చైర్మన్ బడేటి శీను హాస్పటల్ స్టాప్ స్థానికులు నాయకులు

# ఫాస్టర్ పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని శాంతియుత ర్యాలీ

## -ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్




అక్షర విజేత ఖమ్మం :

ఖమ్మం ఖానాపురం కెనాల్ వద్ద ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఫాస్టర్ పగడాల ప్రవీణ్ ఆత్మకు శాంతి కలగాలని శాంతియుత ర్యాలీ ని నిర్వహించారు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మహాసేన ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణం పై ఉన్న అనుమానాలను పర్యవేక్షించి ఏపీ ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు . క్రైస్తవులను చిన్నచూపు చూడడం తగదని , క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను అరికట్టాలని , క్రైస్తవులను ఇబ్బందులకు గురిచేయడం మతోన్మాదులు మానుకోవాలని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో మహాసేన పాస్టర్ అధ్యక్షులు మంద సంజీవరావు , ఇమాను యేలు , సురేష్ , జాన్ వెస్లీ , అభిషేక్ , జగన్ , దానియేలు , విలన్స్ , యేషయ్య , శరత్ పాల్ , రవి కిరణ్ , చిన్న దేవిడ్ తదితర పాస్టర్లు పాల్గొన్నారు .

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ సోమశేఖర శర్మ



అక్షర విజేత ఎర్రుపాలెం:

ఎర్రుపాలెం స్థానిక కేజీబీ విద్యాలయాన్ని డిఇఓ సోమశేఖర్ శర్మ బుధవారం సందర్శించి10వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినులను ఎలా రాస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి అత్యధిక మార్కులు తెచ్చుకోవాలని ,లెక్కలు పరీక్ష ఎలా రాశారని ప్రశ్నించారు. అనంతరం పాఠశాలలో మిగిలి ఉన్న పనులను త్వరతిగతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ సరిత విద్యార్థులు పాల్గొన్నారు

# రామన్ గౌడ్ ను పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగిడాల శ్రీనివాస్



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల పరిధిలోని తూముకుంట గ్రామం సింగిల్ విండో చైర్మన్ సురగౌని రామన్ గౌడ్ భార్య సురగౌని రాధమ్మ గత ఆదివారం రోజు ఉదయం గుండెపోటుతో హైదరాబాదులోని నివాసంలో చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పగడాల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మాధురి,కిరణ్ గౌడ్ ని బుధవారం పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది.

## సింగిరెడ్డి రాజేశ్వర్ మాదిగ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

### -మీసాల రాము మాదిగ తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు



అక్షర విజేత వీపనగండ్ల:

ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి జైలుకు వెళ్లి జాతి కోసం ఎన్నో పోరాటాలు చేసిన తొలి ఉద్యమ నాయకుడు సింగిరెడ్డి రాజేశ్వర్ మాదిగ గుండెపోటుతో మరణించడం బాధాకరమని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగ తీవ్ర దిబ్బంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీసాల రాము మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసిన రాజేశ్వర్ మాదిగ కుటుంబానికి ప్రభుత్వం నుండి హార్దిక సహాయం ఇప్పించే విధంగా రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. మరి అదే విధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో జైలు జీవితం గడిపిన వారిని ఉద్యమంలో ఎన్నో పోరాటాలు చేసి అనేక రోగాలతో ఇబ్బందిగా గురవుతున్న వారికి కూడా ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దామోదర రాజా నరసింహకు మీసాల రాము విజ్ఞప్తి చేశారు.

## జాతీయ రహదారుల పనుల నిర్మాణం వేగవంతం చేయించండి

### -అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



అక్షర విజేత, తాండూరు

వికారాబాద్ జిల్లాలోని తాండూరు నియోజకవర్గం రోడ్లకు రాజయోగం కల్పించాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోరారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు రోడ్ల సమస్యలపై మాట్లాడారు. తాండూరు నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో మంజూరైన బైపాస్ రోడ్డు ఇంకా పూర్తి కాలేదని దృష్టికి తెచ్చారు. ఏండ్లుగా పనులు నత్తనడక సాగుతున్నాయని వివరించారు. మహబూబ్ నగర్ నుంచి కొడంగల్ తాండూరు మీదుగా కర్ణాటక రాష్ట్రం చించొల్లి వరకు చేపడుతున్న రోడ్డు పరిస్థితి కూడా అదే పరిస్థితిలో ఉందన్నారు. వీటితో పాటు వికారాబాద్ నుంచి తాండూరు, తాండూరు నుంచి జహీరాబాద్ మీదుగా నిర్మిస్తున్న మరో జాతీయ రోడ్డు పనులను కూడా వేగవంతం చేయించేలా చూడాలని కోరారు. తాండూరు రోడ్లతో పాటు జాతీయ రహదారులకు రాజయోగం కల్పించేలా చూడాలని కోరారు. ఈ సమస్యలపై ఆర్అండ్‌బి రోడ్ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## బాసర ఆర్జీయూకేటీ ప్రధాన ద్వారం ముందు హౌస్ కీపింగ్ కార్మికుల నిరసన



అక్షర విజేత : నిర్మల్ జిల్లా : బాసర

నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిబుల్ ఐటీ వద్ద పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వర్తించే సుమారు 200 మంది తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ బాసర ట్రిబుల్ ఐటీ ప్రధాన గేటు వద్ద విధులను బహిష్కరించి బైఠాయించారు... 2021 నుండి పెరిగిన వేతనాన్ని ఇవ్వకుండా గత మూడు నెలల నుండి వేతనాల్ని ఇవ్వకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు... సంబంధిత కాంట్రాక్టర్ %ఖీ×=ూ హీూచీ రాజు=ఎ×జజుూ% తో పాటు మూడు నెలల క్రితం విధులు చేపట్టిన ఇంచార్జి వైస్ ఛాన్సలర్ తమ సమస్యలను పట్టించుకోకుండా హౌస్ కీపింగ్ కార్మికులకు ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు... గత ఐదు సంవత్సరాల నుండి పెరిగిన వేతనాలు చెల్లించి, గత మూడు నెలల నుండి ఆగిన వేతనాలు వెంటనే ఇవ్వాలని, వీడీఏ, పేస్లిప్ లను అందించాలని అప్పటివరకు తమ నిరసనను ఆపేది లేదని హెచ్చరించారు...

## ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా టీచర్ గుండెపోటుతో మృతి

అక్షర విజేత మల్యాల కొండగట్టు



మల్యాల మండల కేంద్రంలోని వాగ్దేవి ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు భోగ ఉమామహేశ్వరి (42) బుధవారం మధ్యాహ్నం విరామం అనంతరం తర్వాత గదిలో కుర్చీలో కూర్చున్న సమయంలో చాతిలో నొప్పిగా ఉందంటూ చెబుతూనే ఒక్కసారిగా కుప్పకూలిపోయింది వెంటనే తోటి ఉపాధ్యాయులు ఆమెను స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లగా పెద్ద ఆస్పత్రికి తీసుకువెళ్లాలని సూచించడంతో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిగా సిపిఆర్ చేసిన ప్రాణాలు దక్కలేదు.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు.





### -మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి.

### -ఇందిరమ్మ ఇండ్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

అక్షర విజేత ఖమ్మం :

మండలాల్లోని పైలట్ గ్రామాలలో మంజూరు చేసిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రతి మండల కేంద్రంలో చేపట్టిన మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పురోగతి, పైలెట్ గ్రామాలలో గ్రౌండ్ చేసిన ఇందిరమ్మ ఇండ్ల స్థితిగతుల వివరాలపై కలెక్టర్ మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పైలెట్ గ్రామాల్లో ఎంపిక చేసిన 850 లబ్ధిదారులలో ఇంటి నిర్మాణానికి ముందు డబ్బులు పెట్టుకోలేని 369 మంది నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించాలని నిర్ణయించామని అన్నారు. వారం రోజుల వ్యవధిలో వీరందరికీ రుణాలు అందించేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండల కేంద్రాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఆరు మండల కేంద్రాలలో పనులు పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, సంబంధిత కాంట్రాక్టర్ తో అధికారులు మాట్లాడాలని, వచ్చే బుధవారం నాటికి ఇక్కడ పనులలో వేగం పెరిగి రెండు వారాలలో పనులు పూర్తి చేయలేని పక్షంలో సంబంధిత కాంట్రాక్ట్ రద్దు చేసి ఇతరులకు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న మోడల్ హౌస్ నిర్మాణం పనుల వద్ద లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి తక్కువ ఖర్చుతో మంచి ఇంటిని ఎలా నిర్మించుకోవాలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణం ముందు సంపూర్ణ అవగాహన అందేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమమని, ప్రారంభించిన ఇండ్లు ఎట్టి పరిస్థితుల్లో మధ్యలో ఆగిపోవడానికి వీలు లేదని, ప్రణాళిక ప్రకారం జాగ్రత్తగా మన జిల్లాకు మంజూరు చేసిన ఇంటి నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షించాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శి గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రతి దశలో అధికారులు లబ్ధిదారులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం జరిగేలా చూడాలని అన్నారు. గ్రామాలలో ఒంటరి మహిళలకు ఎవరికైనా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే ఇంటికి సంబంధిత ఎంపీడీవో, ఎంపీఓ లేదా పంచాయతీ కార్యదర్శి బాధ్యతలు తీసుకొని నిర్మాణ పనులు జరిగేలా చూడాలని అన్నారు. మిగిలిన లబ్దిదారులు ఇంటి నిర్మాణానికి మార్కింగ్ చేసుకొని త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించేలా చూడాలని అన్నారు. జిల్లాలో మంజూరైన 850 ఇందిరమ్మ ఇండ్ల పనులు గ్రౌండ్ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, వారం రోజులలో వీరంతా తప్పనిసరిగా మార్క్ ఔట్ జరిగేలా చూడాలని కలెక్టర్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు. ఎల్ 1, ఎల్ 2 విభాగాలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పూర్తి వివరాలను అందించాలని అన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జెడ్పి సీఈవో దీక్ష రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య ,ఈఈ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, ఈఈ పంచాయతీ రాజ్ వెంకటరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను ఆహ్వానించిన దేవస్థానం





నియోజకవర్గ శాసనసభ్యులు ఆర్థిక విద్యుత్తు ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలసి వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలకు తప్పనిసరిగా రావాలని ఆహ్వాన పత్రికను శేష వస్త్రములు, ప్రసాదం దేవస్థానం ఈవో జగన్మోహన్రావు ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ అందజేశారు. అదేవిధంగా కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇ .శ్రీధర్ హైదరాబాదులో కలిసి స్వామి వారి శేష వస్త్రములు ప్రసాదం అందజేసి బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ సాయి దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు

అక్షర విజేత ఎర్రుపాలెం:

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాలు మార్చి 30 నుండి ఏప్రిల్ 7 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మదిర

## బాయర్ వారి డికాల్బ్ 9217 కంకులతో అధిక దిగుబడి

### -ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించిన రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు

అక్షర విజేత/పరకాల ప్రతినిధి

బాయర్ కంపెనీ వారి డికాల్బ్ 9217 మొక్కజొన్న కంకులతో అధిక దిగుబడి సాధించవచ్చని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామంలో అధిక దిగుబడిని ఇచ్చే బాయర్ కంపెనీ వారి డికాల్బ్ 9217 కంకులతో ప్రదర్శన క్షేత్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ మొక్కజొన్న పంట అధిక వర్షాలకు తట్టుకొని కింద పడకుండా ఉంటుందని అన్నారు. వరంగల్ రీజినల్ మేనేజర్ టి. అశోక్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అందుబాటులో ఉన్న ఈ విత్తనాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. ఇతర మొక్కజొన్న కంపెనీల రకాలతో పోలిస్తే ఇది మేలైనదని అన్నారు. బాయిర్ కంపెనీ ప్రతినిధులు మార్కెటింగ్ ఛాంపియన్ పి.నారాయణ రెడ్డి, వరంగల్ జిల్లా మేనేజర్లు సతీష్, శివేష్ లు మాట్లాడుతూ సన్నని బెండు, పొడవాటి కంకి కలిగి ఉండి, బెండు కొన వరకు గింజలు ఉండి, రైతులకు లాభసాటిగా ఉంటుందన్నారు. అలాగే రెండు రకాల వేరు వ్యవస్థల గురించి వివరించారు. ఈ క్షేత్ర ప్రదర్శనకు 200 మంది డీలర్లు, వివిధ గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ




సందర్భంగా డికాల్బ్ 9217 విత్తనం బాగుండడంతో డీలర్స్,రైతులు హర్షం వ్యక్తం చేశారు. గత నాలుగు రోజుల నుండి ఈ ప్రదర్శన క్షేత్రాన్ని వీక్షించడానికి చుట్టుప్రక్కల ఉన్న గ్రామాల నుండి తండోపతండాలుగా రైతులు వచ్చి చూసి, సమాచారాన్ని తెలుసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమర్షియల్ మేనేజర్ అశోక్ రెడ్డి, వరంగల్ సిసిఎం సతీష్,పరకాల సి సి ఎం శివేష్, పలువురు డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం








**-గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనేది ప్రభుత్వ సంకల్పం**

**-ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. నూతన చట్టంతో త్వరలోనే భూ సమస్యలకు క్షేత్రస్థాయిలొనే పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణగా మార్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖతో పాటు రెవెన్యూ సేవలలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం బ్10,954 మంది గ్రామ పాలన అధికారులను ఆప్షన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్ష, ఉద్యోగుల పోరాటానికి ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ శాఖలోకి గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలు అందించేందుకు మార్గం సుగమం అయ్యిందన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు రెవెన్యూ శాఖ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు సాధించామని, రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్ల కు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్ల అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, జేసీలకు అధికారాలు ఉంటాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు.

ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయి లోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభారమైన రెవెన్యూ సేవలు త్వరలోనే గ్రామ స్థాయిలోనే అందుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ గారు మరియు ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధి కారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించిన రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడం తో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారిగా 10,954 పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యా భర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పోజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తిరిగి మాతృశాఖలోకి తీసుకోవడం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలు అన్నారు. అలాగే పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం జరిగిందన్నారు. 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నామన్నారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాలను గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించుకుంటా మని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం,

జనగామ ఆర్డీవో గోపిరామ్, స్టేషన్ గన్పూర్ ఆర్డీవో వెంకన్న, హన్మకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, టీజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షులు పి.రాధ, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్ల శ్రీనివాస్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్షులు కృష్ణ చైతన్య, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని తహశీల్దార్ లు, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీటీఏ, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీఆర్ఎస్ఏ కార్యవర్గ నేతలు ఇక్బాల్, అల్లం రాజు కుమార్, నాగేశ్వరరావు, విక్రమ్ కుమార్, విశ్వప్రసాద్, రంజిత్ కుమార్, రేణుక గిరిబాబు, సురేష్ బాబు, సమ్మయ్య, మేఘన, మమత తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న హుండీ లెక్కింపు 1 కోటి 9 లక్షలు ఆదాయం







అక్షర విజేత మల్యాల కొండగట్టు

తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామికి భక్తులు భక్తితో చెల్లించిన కానుకలను ఈవో టి.శ్రీకాంత్ రావు,పర్యవేక్షకురాలు ఉప కమిషనర్ సుప్రియ (కరీంనగర్) సమక్షంలో 26 వ తేదీ బుధవారం రోజున శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు 12 హుండీలు 55 రోజులవి విప్పి లెక్కించగా 1,09,13,339 రూ నగదు,మిశ్రమ బంగారం,మిశ్రమ వెండి,తూకం వేయకుండా బ్యాగులో వేసి సీల్ చేసి తిరిగి హుండీలోనే భద్రపరిచారు109 విదేశీ కరెన్సీ నోట్లను వచ్చినట్లుగా తెలిపారు. హుండీ లెక్కింపు లో కార్యనిర్వాహణాధికారి శ్రీకాంత్ రావు,ఉప కమిషనర్ సుప్రియ (కరీంనగర్), ప్రధాన అర్చకులు,స్థానాచార్యులు,పర్యవేక్షకులు సునీల్, చంద్రశేఖర్,హరినాథ్,ఎఎస్పై శ్రీనివాస్,ఆలయ సిబ్బంది,శ్రీ లలితా సేవా ట్రస్ట్ సభ్యులు మరియు మహిళా కానిస్టేబులు,హొంగార్డ్స్,బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మట్కాకు కాగజ్ నగర్ అడ్డా



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

సట్టా మట్కాకు కాగజ్ నగర్ పెట్టింది పేరని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అన్నారు. రాష్ట్రంలోనే పెద్ద మొత్తంలో సట్కా మట్కా ఆడుతున్న ప్రాంతాల్లో కాగజ్ నగర్ ఒకటన్నారు. బెట్టింగ్ యాప్ ల కారణంగా 15 నెలల్లో 24 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక సైబర్ క్రైమ్లో తన కుటుంబ సభ్యులు సైతం రూ.7లక్షల పోగొట్టుకున్నారని, సైబర్ క్రైమ్ లో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

## ములుగు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రక్తదాన శిబిరం. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:



ములుగు జిల్లా కేంద్రంలోని, ప్రభుత్వ మెడికల్ కళాశాల లో రక్తదాన శిబిరాన్ని నిర్వ హిస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్త దాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు.జిల్లాలోని యువత, ఉద్యోగస్తులు, పాత్రికేయులు రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.శుక్రవారం ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిలుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు పేర్కొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి సిర్పూర్ ఎమ్మెల్యే



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్ బాబు కోరారు. బుధవారం ఆయన అసెంబ్లీలో జర్నలిస్టుల సమస్యల గురించి మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం ప్రాముఖ్యతతో కూడిందని, చాలామంది పేదరికంలో ఉండి రేక్కాడితే డొక్కాడని పరిస్థితిలో ఉన్నారని వాపోయారు. ఎవరో కొందరు చేసే మోసాలకు ప్రభుత్వం అందరిపై చర్యలు తీసుకోవడం తగదన్నారు. పెండింగ్ లో ఉన్న ఇళ్లను ప్రభుత్వం వారికి కేటాయించాలన్నారు.

## మైనింగ్ శాఖ ఉద్యోగిని ఢీకొట్టిన లారీ డ్రైవర్ పై కేసు నమోదు



అక్షర విజేత, తాండూరు

విధుల్లో ఉన్న మైనింగ్ శాఖ ఉద్యోగిని లారీ తో ఢీ కొట్టిన డ్రైవర్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.కరెంట్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి, తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఈనెల 24వ తేదీన తాండూరు మైన్స్ అధికారులు ఇబ్బందితో కలిసి మండల పరిధిలోని జీనుగుర్తి నుంచి వస్తున్న నాపరాతి లారీలను గౌతపూర్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీ నిర్వహిస్తున్నారు. అయితే అట్టి లారీలు కర్ణాటక రాష్ట్రం మిరియం ఆపరాధిగనుల నుంచి లోడుతో వస్తున్నట్లు అధికారులు ధ్రువీకరించారు. రాత్రి 12 గంటల 30 నిమిషాల సమయంలో కూడా గౌతాపూర్ చెక్ పోస్ట్ వద్ద లారీ డ్రైవర్ నెంబర్ (ఏపీ 12 వి 0152) జాదమ్ సునీల్ నాపరాతి లోడ్ తో వస్తున్నారు అదే సమయంలో గౌతపూర్ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న మైన్స్ శాఖకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ సూర్య ప్రతాప్ రెడ్డి లారీ ఆపాలని కోరాడు అయినా ఆపకుండా డ్రైవర్ అనిల్ ముందుకు వెళ్లగా లారీ డోరు తగిలి ఉద్యోగి సూర్య ప్రతాప్ రెడ్డి తలకు తీవ్ర గాయాలయ్యాయి మైనింగ్ ఉద్యోగి సూర్యా ప్రతాప్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది. కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు. ప్రమాదానికి కారణమైన లారీ సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. బుధవారం నిందితుడు జాదవ్ సునీల్ ను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగింది.

# ప్రజా పాలన పేరుతో నిర్బంధ పాలన సాగిస్తున్న ప్రభుత్వం




**-ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వ నిర్బంధం దుర్మార్గం**

**-సిఐటియు ములుగు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్**

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు: ప్రస్తుతం రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 24 న రాష్ట్ర ప్రభుత్వం తమకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఫిక్స్ వేతనం రూ 18 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎఎన్ఎం ట్రైనింగ్ చేసిన ఆశాలకు పదోన్నతులు కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ , ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పనిభారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాదు కార్యక్రమానికి బయలుదేరిన ఆశాలను అర్ధరాత్రుల్లు అరెస్టు చేయడం, గృహనిర్బంధించడం , హైదరాబాద్ చేరుకున్న ఆశాలపై పోలీసుల చేత లాఠీచార్జి చేసి , దాడి చేయించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ రోజు ములుగు జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసినా అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలుపడం జరిగింది. సందర్భంగా, సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశాలపై నిర్బంధ ఖండా, లాఠీ చార్జిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం ఫిక్స్ వేతనం 18000 /- నిర్ణయించాలని, ఇంకా ఇతర సమస్యలు పరిష్కరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సద్దాం హుస్సేన్, ఆశా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అర్ నీలాదేవి, చుంచు మంజుల, యశోద, రమ, పద్మ, కవిత, రజిత, స్వప్న, లక్ష్మి, విజయ, సమ్మక్క. తదితరులు పాల్గొన్నారు.



# రామప్పను సందర్శించిన రెవిన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు

**- రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు.**



అక్షర విజేత ములుగు ప్రతినిధి:

ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం, పాలంపేట గ్రామం లో గల రామప్ప దేవాలయం ను బుధవారం డిప్యుటీ కలెక్టర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యోగుల జే. ఏ.సి చైర్మన్ వి. లచ్చి రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్ తహసీల్దార్ గిరిబాబు వారికి పుష్ప గుచ్చము అందించి స్వాగతం పలుకగా, లచ్చిరెడ్డి రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు. కాగా రామప్ప ఆలయ పూజారులు స్వామి వారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలను లచ్చిరెడ్డి కి అందజేశారు. అనంతరం ఆలయ విశిష్టత, శిల్ప కళా సంపద గురించి టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ లచ్చిరెడ్డి కి వివరించారు. తదనంతరం రామప్ప చెరువు వద్ద కి చేరుకొని చెరువు లో బోటు షికారు చేస్తూ ప్రకృతి అందాలను తిలకించారు. ఈ కార్యక్రమం లో స్టేట్ మెంబెర్స్, స్థానిక రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



# సీపీఎం అద్వర్యంలో చలో రామోజి ఫిల్మ్ సిటీ.







**-ఫిలిం సిటీ గేట్లను తోసుకుంటూ లోపలికి వెళ్ళిన లబ్ది దారులు.**

**-రామోజి ఫిల్మ్ సిటీ అదీనంలో ఉన్నా ఇండ్ల స్థలాలు భూములను పెదలకు ఇవ్వాలి.**

**-సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ వెస్లీ.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

నాగన్ పల్లి రెవెన్యూ సర్వేనెంబర్ 189, 203లలో రామోజీ యాజమాన్యం ఆక్రమించిన పేదల ఇంటి స్థలాలను స్వాధీనం చేసుకోవడానికి బుధవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో "ఛలో రామోజీ ఫిల్మ్ సిటీ" కార్యక్రమం నాగన్ పల్లి ర్యాలీగా బయలుదేరి రామోజీ ఫిలిం సిటీ గేట్ నుండి దూకి లోనికి ప్రవేశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరై మాట్లాడుతూ దాదాపు 17 సంవత్సరాల క్రితం ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపట్నం మండలం నాగన్ పల్లిలో సర్వే నెంబరు 189, 203 లలో పేద ప్రజలైన నాగన్ పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముక్కునూరు గ్రామాలలో నివసించే 700 మందికి ప్రభుత్వం పట్టాలు అందించింది. పేద ప్రజలకు చెందిన ఈ భూమిలో రామోజీ యాజమాన్యం కబ్జా చేసినా పెదాల ఇంటి స్థలాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసులకు సిపిఎం నాయకులకు మధ్య తోపులాట జరిగి కొంతమంది మహిళలు, నాయకులు సమస్యలు పడిపోయాడం జరిగింది. అనంతరం సిపిఎం నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడా సామిల్, జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్ బుగ్గ రాములు, నరసింహ, సిపిఎం నాయకులు వెంకటేష్ అశోక్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.





# "మా పాప ,మా ఇంటి మణిదీపం" కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన ఖమ్మం జిల్లా కలెక్టర్






**-ఆడపిల్ల పుట్టడం అదృష్టం,**

**-ఆడపిల్ల పుట్టిన ప్రతి ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ ఇచ్చి శు భాకాంక్షలు అందజేయనున్న జిల్లా అధికారులు.**

అక్షర విజేత తర్లాడ :

ఆడపిల్ల పుట్టడం అదృష్టమని, ఇంటిలో ఆడపిల్ల పుడితే స్వీట్ బాక్స్ అందించి శు భాకాంక్షలు తెలిపే విధంగా ఖమ్మం జిల్లాలో మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నేడు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామంలో మా పాప - మా ఇంటి మణిదీపంకార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లాంఛనంగా ప్రారంభించారు.రామచంద్రాపురం గ్రామంలోని బానోతు కృష్ణవేణి- భరత్ నాయక్ దంపతులకు 2025 మార్చి 1న ఆడపిల్ల జన్మించిందని, ఈ సందర్భంగా ఈ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శాలువాతో సన్మానించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భగవంతుడు అవకాశం ఇస్తే,తనకు ఆడపిల్ల పుట్టాలని కోరుకుంటానని, ఆడపిల్లలు చూపించే ప్రేమ మగ పిల్లలు చూపరని కలెక్టర్ తెలిపారు. చదువులలో అబ్బాయిల కంటే అమ్మాయిలు చాలా బాగా రాణిస్తున్నారని, ప్రతి తరగతిలో మొదటి మూడు స్థానాలలో అమ్మాయిలే ఉంటున్నారని కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.సునీతా విలియమ్స్ అనే మహిళ విజయవంతంగా అంతరిక్షంలో ఉండి వచ్చారని, అంతరిక్షంలో మహిళలు అడుగుపెట్టిన నేటి హైటెక్ యుగంలోనూ కొంత మంది ఆడపిల్లలపై వివక్ష చూపడం దురదృష్టకరమని అన్నారు. స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని,



మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నేడు ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రతి రంగంలో మహిళలు రాణించి సత్తా చాటుతున్నారని అన్నారు. ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి స్వీట్ బాక్స్ అందజేసి, ఇంట్లో అమ్మాయి పుడితే అదృష్టం అనే భావన ప్రజల్లోకి బలంగా వెళ్లేలా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం బానోతు కృష్ణవేణి, అత్తగారైన బాణోత్ ఇందిరా మాట్లాడుతూ, ఈరోజు మాకు చిరస్మరణీయమైన రోజు అని, జిల్లా కలెక్టర్ గారు మా ఇంటికి వచ్చి మా అమ్మాయిని ఆశీర్వదించడం గొప్ప అనుభూతి అని, జిల్లా కలెక్టర్ చెప్పిన విధంగా అమ్మాయిని మంచిగా చదివించి ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేస్తామని, మా అమ్మాయి పెద్దైన తర్వాత కలెక్టర్ గారు ఇచ్చిన సర్టిఫికెట్ చూపెట్టి ఈనాటి విషయాలు తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే. రామ్ గోపాల్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అయిన జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, తహసిల్దార్, గ్రామస్తులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

